ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

శుక్రవారం 07-08-2026

# పెందుర్తి ప్రాజెక్టు ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహణ.



**ప్రజా న్యూస్, ఆగస్టు06:విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీఎం.నాయుడు**
పెందుర్తి ప్రాజెక్టు పరిధిలోని 74వ వార్డు ఇస్లాంపేట సెక్టార్ లోని
వేంపల్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైసర్ లక్ష్మి, (ఏ.ఎన్.ఎం) రేణుక తల్లి పాల ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యానికి తల్లి పాల వల్ల కలిగే ప్రయోజనాలు, పుట్టిన వెంటనే శిశువుకు తల్లి పాలు ఇవ్వాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అప్పికొండ వరలక్ష్మి, హెల్పేర్ అనసూర్య ఆశా వర్కర్ రమ్య పాల్గొని గర్భిణులు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లి పాలను ఆరు నెలల పాటు మాత్రమే శిశువుకు అందించాలి ,అనంతరం తల్లి పాలతో పాటు పోషకాహారం ఇవ్వాలని సూచించారు.అనంతరం స్థానిక మహిళలు, గర్భిణులు, బాలింతలు పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కు కన్వీనర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో గౌరవ ఎంపీ ఈటల రాజేందర్ ని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గిరివర్ధన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ ఆశీర్వాదం తీసుకోవటం జరిగింది,

# జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే పరితపించిన మహనీయుడు...



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏ ఆర్ సాధు యాదవ్, దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్, దరువు అంజన్న,మేడ్చల్ జిల్లా సంస్కృతిక సేవా అధ్యక్షులు డి రాహుల్,అమర్ పటేల్, నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# నేరేడుచర్లలో సీపీఐ పాదయాత్రలకు శ్రీకారం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత పన్నెండు సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, విద్యార్థుల ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆరోపించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వ వైఫల్యం, పెట్రోల్––డీజిల్ ధరలు, నల్లధనం, ఉపాధి హామీల వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు విద్యార్థులు, యువత, రైతులు, కార్మికులు, మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, రావుల సత్యం, ఏ. లక్ష్మి, ముత్యాల భాస్కర్, ఊదర వెంకన్న, కటికోల వెంకన్న, కొమ్రరాజు వెంకట్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పరికె భరత్, దోమకొండ మనోజ్, పోలగాని రవి, బాల సైదా, ఎస్.కె. హుస్సేన్, చిలకరాజు సైదులు, పి. రామరాజు, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
హుజూర్‌నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, జర్నలిస్ట్ కోల నాగేశ్వరరావు, మున్సిపల్ గౌరవ కౌన్సిలర్లు కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్.



**దాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన ఉద్యమ మేధావి, ప్రముఖ విద్యావేత్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, తెలంగాణ కోసం జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని అన్నారు. ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల నిబద్ధత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా జిల్లా పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య, ఇన్స్పెక్టర్లు సిహెచ్.శ్రీనివాస్, ఇస్లావత్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు పోలీసు సిబ్బంది పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# అభివృద్ధి అడుగులు -సంక్షేమం వెలుగులు: రాంజీ నగర్‌లో జనసేన ఇంటింటా ప్రచారానికి విశేష స్పందన



**నెల్లూరు, ఆగస్టు 6 (ప్రజాన్యూస్):**నెల్లూరు నగరంలోని 16వ డివిజన్ రాంజీ నగర్‌లో "అభివృద్ధి అడుగులు -- సంక్షేమం వెలుగులు" కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రెండో రోజు ఇంటింటా ప్రచారం ఉత్సాహంగా కొనసాగింది. జనసేన నాయకులు కిషోర్ గునుకుల, ఏఎంసీ డైరెక్టర్ విజయలక్ష్మి గునుకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ప్రచారంలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జనసేన నాయకుడు కిషోర్ గునుకుల మాట్లాడుతూ, "ప్రజాసేవకు మార్గదర్శకుడైన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలతో, అభివృద్ధికి ప్రతీకగా నిలిచిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గారి పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రజలు చూపుతున్న ఆదరణ మాకు మరింత బాధ్యతను పెంచుతోంది. ప్రజల కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తాం" అని అన్నారు.ప్రచారంలో పాల్గొన్న స్థానికులు కూటమి ప్రభుత్వ పనితీరుపై సానుకూల అభిప్రాయాలు వ్యక్తం చేశారు."డీఎస్సీ కోసం ఐదేళ్లు ఎదురుచూశాం. ఇప్పుడు ఉద్యోగాలకు అవకాశం వచ్చింది. మా ఓటు కూటమికే." అని ఓ మహిళ పేర్కొన్నారు."విధ్వంస పాలన ముగిసింది. ఇప్పుడు ప్రజా సేవ జరుగుతోంది. మళ్లీ కూటమినే గెలిపిస్తాం." అని మరో మహిళ తెలిపారు."పవన్ కళ్యాణ్ గారి నిజాయితీ, సేవా తత్వం మాకు ఎంతో నచ్చాయి. జనసేనకు మా పూర్తి మద్దతు ఉంటుంది." అని మహిళల బృందం పేర్కొంది."ప్రజా సమస్యల కోసం మీరు చేసిన పోరాటాలు చూశాం. ప్రజల కోసం పనిచేసే నాయకుడికి మా కుటుంబం అండగా ఉంటుంది." అని ఓ గృహిణి తెలిపారు.వీఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్‌తో మర్యాదపూర్వక భేటీ.ప్రచార కార్యక్రమంలో భాగంగా వీఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, మాజీ వీఆర్సీ లెక్చరర్ శ్రీ రామచంద్రారెడ్డిని కలిసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నీ పేరు విన్నాను. నువ్వు నా విద్యార్థివని ఇప్పుడే తెలిసింది. ప్రజల కోసం పనిచేయాలి. నా ఆశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉంటాయి." అంటూ అభినందించారు.నాయకులు మాట్లాడుతూ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని, నెల్లూరు నగర ఎమ్మెల్యే, పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నాయకత్వంలో రాంజీ నగర్‌లో రహదారులు, తాగునీటి సౌకర్యం, మున్సిపల్ సేవలు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, విజయలక్ష్మి గునుకుల, ప్రవల్లిక, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్, నాగేంద్ర, బాలు, నరహరి, ప్రతాప్, పైనాపురం కిషోర్, జనసేన మహిళా నాయకులు, జనసైనికులు, వీర

# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్**
కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ అపురూప కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయిబాబా వారి దర్శనం చేసుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు..అనంతరం బొబ్బ ప్రసాద్ నివాసం ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుబ్బల వెంకటరమణ, బొబ్బ ప్రసాద్, నాగ శిరోమణి, గోపాల్ రెడ్డి, కుంచె కృష్ణమూర్తి, మల్లేష్ గౌడ్, కొండలరావు, అంజిరెడ్డి, వినయ్ రెడ్డి, పాటిల్, వాణి, నాగలక్ష్మి, వనిత, రంగనాథ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి గ్రామంలో రూ.82 లక్షల సిఎంసి నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బహదూర్‌పల్లి 294వ డివిజన్ పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో సిఎంసి నిధుల నుంచి రూ.82 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.మంజూరైన పనుల్లో సురక్ష గ్రీన్ మెడోస్ రోడ్డు అభివృద్ధికి రూ.20 లక్షలు, గాయత్రీ ఇండస్ట్రీస్ 66 నుండి హోలీ చైల్డ్ స్కూల్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు, మేడ్చల్ రోడ్డు నుండి గాయత్రీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.32 లక్షలు, యూజీడీ పనులకు రూ.15 లక్షలు కేటాయించారు. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డివిజన్‌లోని ప్రతి కాలనీ ప్రతి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి టీపీసీసీ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అమరం ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ రామగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు తిరుపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు సదానంద్, కాలనీ నాయకులు కిషన్ రెడ్డి, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు హుజూర్‌నగర్ పోలీసుల ప్రత్యేక ఆపరేషన్- ఎస్ఐ నరేష్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
హుజూర్‌నగర్ మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా హుజూర్‌నగర్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో జిల్లా నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది, 'రోలెక్స్' అనే నార్కోటిక్ డాగ్ సహాయంతో బస్టాండ్లు, దాబాలు, హోటళ్లు, కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, పాఠశాలల ప్రాంగణాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు, నిల్వలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నాయా అనే కోణంలో ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడటం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. మండల పరిధిలో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం లేదా అసాంఘిక కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజల సహకారంతో మత్తు పదార్థాల రహిత హుజూర్‌నగర్‌ను నిర్మించేందుకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు కొనసాగిస్తోందన్నారు. ఈ తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది, హుజూర్‌నగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ హక్కుల సాధనలో ఎస్టీయూ పోరాటాలే ఆదర్శం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 6 ప్రజా న్యూస్ నెట్వర్క్ ::** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) సభ్యత్వ నమోదు ప్రచార కార్యక్రమాన్ని జిల్లా, రాష్ట్ర నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి అత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం ఎస్టీయూ గత 80 సంవత్సరాలుగా నిరంతర ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయుల విశ్వాసాన్ని సంపాదించుకున్న సంఘంగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం ఎస్టీయూ అని పేర్కొన్నారు. ప్రస్తుతం మూడేళ్లుగా కరువు భత్యం (డీఏ) బకాయిలు పెండింగ్‌లో ఉండటం, వేతన సవరణ అమలులో ప్రభుత్వం అనవసర జాప్యం చేయడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డీఏ బకాయిలు విడుదల చేసి, వేతన సవరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని సంస్కరణల పేరుతో బలహీనపరిచే చర్యలను విరమించి ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు, ఖాళీ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, విద్యా నాణ్యత పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, అన్ని వర్గాల ఉపాధ్యాయులకు సమాన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపట్టేందుకు ఎస్టీయూ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. అనంతరం మఠంపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు ఎస్టీయూ సభ్యత్వాలు అందజేశారు. సంఘం బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని, ఉపాధ్యాయుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలూరి అంజయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు కె.వి. సత్యనారాయణ, రామిశెట్టి శ్రీనివాసరావు, మఠంపల్లి మండల అధ్యక్షుడు కందుల కిరీటం, మండల ప్రధాన కార్యదర్శి చీపురు రాజేష్, సీనియర్ నాయకులు రామిశెట్టి వేణుగోపాల్, కీత శ్రీనివాసరావు, నందిపాటి సైదులు, ఇట్టిమల్ల రాములు, ఆర్. మంజునాథ్, కర్నె వెంకటేశ్వరరావు, మీసాల నరసింహారావు, జక్కుల జయరాం, తంగెళ్ల లోకేష్, కోనుగంటి రామిరెడ్డి, కే. హరిప్రసాద్, కొండ ఎర్రయ్య, డాక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



